
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జగిత్యాల
జిల్లా వార్తలు
5★★
ఆదివారం 21 జూలై 2024



భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ 8
కాంగ్రెస్‌ది అబద్ధాల పాలన - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ 8

డ్రగ్స్ కట్టడికి చర్యలు



- పాఠశాలల్లో ప్రహరీ క్లబ్‌ల ఏర్పాటు
- మత్తు పదార్థాల కట్టడికి కమిటీలు
- విద్యాశాఖ అధికారులకు ఉత్తర్వులు

జగిత్యాల, జూలై 20 (ఆంధ్రజ్యోతి): డ్రగ్స్ నివారణకు తెలం గాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠ శాలల్లో ప్రహరీ క్లబ్‌లు ఏర్పాటు చేయడానికి జిల్లా అధికారులు కసర త్తు చేస్తున్నారు. పాఠశాల చుట్టుపక్కల ఎవరూ మత్తుమందులు విక్ర యించ కుండా, విద్యార్థులు వినియోగించకుండా క్లబ్‌లు నిఘా పెడతా యి. డ్రగ్స్‌పై విద్యార్థుల్లో అవగాహన పెంచడంతో పాటు నిరంతర పర్యవేక్షణ ఉంటుంది. ఈ మేరకు విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటే శం జీవో నంబరు 20 జారీ చేశారు. దీని పై జిల్లా విద్యాశాఖ అధికారుల ద్వారా ఆయా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

విద్యార్థులకు అవగాహన

మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన విద్యార్థులు ఉంటే గుర్తించి వారిని అప్రమత్తం చేస్తారు. డ్రగ్స్ వినియోగం వల్ల దుష్ప్రభావాలు వివరించి వాటికి దూరమయ్యేలా విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు సిద్ధమవుతున్నారు. మత్తు పదార్థాల అక్రమ రవాణాకు పిల్లలను వినియోగించినట్లయితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కట్టడి చేసి సంబంధిత పోలీసు అధికారులకు ప్రహరీ క్లబ్ సభ్యులు సమాచారం అందిస్తారు. డ్రగ్స్ వినియోగం, అమ్మకం, అనుమానిత కార్యకలాపాలపై క్లబ్‌లు నిఘా పెడుతాయి.

క్లబ్‌ల ఏర్పాటు ఇలా..

ప్రహరీ క్లబ్ అధ్యక్షుడిగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ప్రిన్సి పాల్ వ్యవహరిస్తారు. ఉపాధ్యక్షుడిగా సీనియర్ ఉపాధ్యాయుడు, చైల్డ్ ఫ్రెండ్లీ టీచర్, సభ్యులుగా 6వ తరగతి నుంచి 10వ తరగతులకు సంబంధించిన విద్యార్థులు, విద్యార్థుల తల్లి దండ్రుల్లో నుంచి ఒక ప్రతి నిధి, స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి సిబ్బంది ఒకరు సభ్యులుగా ఉంటారు. కమిటీ కార్యకలాపాల్లో ఎన్ఎస్ఎస్ వలంటీర్లను వినియోగిం చుకోనున్నారు.

జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, విద్యార్థుల సంఖ్య

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు, జిల్లా పరిషత్ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, కస్తూర్బా, మోడల్, సంక్షేమ పాఠశాలల్లో ప్రహరీ క్లబ్‌లు ఏర్పాటు చేస్తారు. జిల్లాలో 595 ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలున్నాయి. ఇందులో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు సుమారు 1,21,460 మంది విద్యార్థులు ఉన్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు 81, ఉన్నత పాఠశాలలు 175, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలు 3, ఉన్నత పాఠశాలలు 13, కేజీబీవీలు 14, మైనారిటీ వెల్ఫేర్ ఉన్నత పాఠశాలలు 5, మహాత్మజ్యోతి రావుపూలే బీసీ సంక్షేమ ఉన్నత పాఠశాలలు 13, సోషల్ వెల్ఫేర్ ఉన్నత పాఠశాలలు 7, ప్రైవేటు ప్రాథమి కోన్నత, ఉన్నత పాఠశాలలు 124 ఉన్నాయి. వీటిల్లో ప్రహరీ క్లబ్‌లు ఏర్పాటు చేయనున్నారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకే: జగన్ మోహన్‌రెడ్డి, జిల్లా విద్యాధికారి



జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలల్లో డ్రగ్స్ నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడి భవిష్యత్తు నాశనం చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటాం. ఇందుకు అనుగుణంగా ప్రత్యేక కమిటీలను పాఠశాలల వారీగా ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం.

డ్రగ్స్ వినియోగంతో తీవ్ర నష్టాలు: అశోక్‌కుమార్, జిల్లా ఎస్పీ



విద్యార్థులు, యువత డ్రగ్స్ వినియోగిస్తే తీవ్రంగా నష్టపోతారు. విద్యార్థులు మత్తుపదార్థాలు, వ్యసనాలకు గురికాకుండా చైతన్యవంతులను చేయా ల్సిన అవసరం ఉంది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో గల పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన సదస్సులను నిర్వహిస్తూ డ్రగ్స్ వినియోగం వల్ల జరిగే నష్టాలను వివరిస్తున్నాం. పోలీసు శాఖ తరుపున మత్తు పదార్థాల వినియోగం, విక్రయంపై కఠిన చర్యలు తీసుకుంటాం.

జిల్లా స్థాయి వర్క్‌షాప్‌లో విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జగిత్యాల అర్బన్, జూలై 20: జిల్లా స్థాయి వర్క్‌షాప్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను శనివారం ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా గర్ల్స్ హైస్కూల్ హెచ్‌ఎం రామానుజం మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాలలో ప్రతిభ గ్రీన్‌కోర్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వర్క్‌షాప్‌లో పాఠశాల విద్యార్థులు పాల్గొని స్వంతంగా ఎల్ఈడీ బల్బులు తయారీ విధానంపై ప్రదర్శన ఇచ్చి ప్రశంసాపత్రాలు పొందారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను గైడ్ టీచర్ కమలాకర్‌రెడ్డి, తపస్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్యతో పాటు ఉపాధ్యాయబృందం విద్యార్థులను అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టి సత్తాచాటాలని సూచించారు.

పాఠశాలల్లో పనులు త్వరగా పూర్తి చేయాలి

రాయికల్, జూలై 20: ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీవో చిరంజీవి అన్నారు. మండలంలోని మైతాపూర్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పనులను శనివారం ఆయన పరిశీలించారు. అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, నాణ్యమైన భోజనం పెట్టాలని నిర్వాహకులకు సూచించారు. శ్రద్ధతో చదవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల నిర్వహణను పరిశీలించి, ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ముక్కల మోహన్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజరెడ్డి, అనుమల్ల సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, అంతడుపుల గంగరాజం, రాపర్తి నర్సయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హైస్కూల్ సమయంలో మార్పులు వద్దు

- టీజీయూఎస్ జిల్లా అధ్యక్షుడు రాజు

జగిత్యాల అర్బన్, జూలై 20: ప్రభుత్వం హైస్కూల్స్ సమయం మారుస్తూ ఇచ్చిన సర్క్యులర్ సరికాదని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం(టీజీయూఎస్) జగిత్యాల జిల్లా అధ్యక్షుడు సునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి ఉపుల గోవింద్ అన్నారు. సుదూర ప్రాంత విద్యార్థుల స్థితిగతులను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాత విధానంలోనే పాఠశాల సమయసారిణిని కొనసాగించాలన్నారు.

వరదకాలువలో తెగిపడ్డ 11కేవీ విద్యుత్ లైన్

మల్యాల, జూలై 20: మండలంలోని రామన్నపేట శివారులో గల వరద కాలువలో విద్యుత్ తీగ తెగిపడింది. మద్దుట్ల సబ్‌స్టేషన్ నుంచి రామన్నపేట, నూకపల్లి వెళ్లే 11కేవీ విద్యుత్ తీగ కాలువలో తెగిపడడంతో పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ సిబ్బంది శ్రీధర్, రమేష్ వరద కాలువలోకి దిగి తీగలను సరిచేశారు. అనంతరం విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. వరదకాలువలో నీరు అధికంగా ఉండగా నీటిలోకి దిగి విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు వేగవంతంగా చర్యలు తీసుకున్నారు

అంజన్నను దర్శించుకున్న అదనపు కలెక్టర్

మల్యాల, జూలై 20: జిల్లా అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి శనివారం కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కుటుంబసమేతంగా వచ్చిన అదనపు కలెక్టర్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అధికారులు శాలువాతో అదనపు కలెక్టర్‌ను సత్కరించారు.

మురికి కాలువలు శుభ్రం చేయాలి

- జిల్లా ఇంచార్జి అడిషనల్ కలెక్టర్ రఘువరన్

మెట్‌పల్లి, జూలై, 20 : మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉండాలని అధికారులకు జిల్లా ఇంచార్జి అడిషనల్ కలెక్టర్ రఘువరన్ సూచించారు. శనివారం మెట్‌పల్లి పట్టణంలోని 7, 8వ వార్డులోని మురికి కాలువలు, మున్సిపల్ కార్యాలయంలోని ప్రజాపాలన కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మోహన్, డీఈ నాగేశ్వరరావు, ఏఈ అరుణ్‌కుమార్, ఇంచార్జి శానిటరీ ఇన్స్‌పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, విష్ణువర్ధన్‌రెడ్డి, ముజీబ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మల్యాలలో ఆర్‌డబ్ల్యూఎస్ సబ్‌డివిజన్ ఏర్పాటు

మల్యాల, జూలై 20: గత కొన్నేళ్ల క్రితం తరలిపోయిన గ్రామీణ నీటి పారుదల శాఖ సబ్‌డివిజన్ కేంద్రం మల్యాలలో మళ్లీ ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అయిదేళ్ల క్రితం మల్యాలలో సొంత భవనం ఉన్నప్పటికీ సబ్ డివిజన్ కార్యాలయంను జగిత్యాలలోని ధరూర్ క్యాంపునకు తరలించారు. అక్కడ జిల్లా పోలీస్ కార్యాలయం నిర్మించడంతో ఆర్‌డబ్ల్యూఎస్ సబ్‌డివిజన్ కార్యాలయ భవనాలను తొలగించడంతో ఈఈ కార్యలయంలో ఇన్నాళ్లు సబ్‌డివిజన్ కార్యాలయం కొనసాగించారు.ఆర్‌డబ్ల్యూఎస్ సబ్‌డివిజన్ కార్యాలయం పరిధిలో మల్యాల, కొడిమ్యాల, జగిత్యాల, రాయకల్, బీర్‌పూర్, సారంగాపూర్ మండలాలు ఉండగా ఈఈ కార్యాలయంలో అసౌకర్యంగా మారింది. దీంతో మల్యాలలోని గతంలో కొనసాగిన ఆర్‌డబ్ల్యూఎస్ సబ్‌డివిజన్ కార్యాలయంలో నిర్వహించడానికి అధికారులు రెండు రోజులుగా ఏర్పాట్లు చేస్తున్నారు. తాత్కలిక మరమ్మతులు చేపట్టారు. వారం లోపు ఇక్కడ కార్యాలయం ప్రారంభంకు చర్యలు తీసుకుంటున్నారు. కార్యలయం పరిధిలో డీఈతో పాటు ఆయా మండలాలకు సంబంధించి ఐదుగురు ఏఈలు విధులు నిర్వహిస్తున్నారు.

ప్రజాపాలన సేవా కేంద్రాన్ని

సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ సత్య ప్రసాద్

జగిత్యాల, జూలై 20 (ఆంధ్రజ్యోతి): ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. పట్టణంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మున్సిపల్ పట్టణాలతో పాటు, అన్ని మండల కేంద్రాలలోని ఎంపీడీఓ కార్యాలయాలలో ప్రజాపాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. వివిధ పనుల నిమిత్తం సమస్యలు విన్నవిస్తూ ఆర్జీలు సమర్పించేందుకు అనునిత్యం ఐడీఓసీ (సమీకృత కలెక్టరేట్)కు వచ్చే వారికి సైతం ప్రజాపాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలని భావించి దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల లోని వంట గ్యాస్ సిలిండర్ రాయితీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదిదర పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్ సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలేకపోతున్న అర్హులైన దరఖాస్తుదారులు ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించి ఏవైనా లోటుపాట్లు ఉంటే సరి చేయించుకోవచ్చని సూచించారు. కలెక్టరేట్లోని సేవా కేంద్రం ప్రభుత్వ కార్యాలయాలో పనిదినాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, కలెక్టరేట్ ఏవో హన్మంత్ రావు, డిపిఓ దేవరాజు, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్

కుమ్మరిపల్లి పాఠశాల తనిఖీ

వెల్గటూర్ : విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారికి నాణ్యమైనవిద్యను అందించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. శనివారం మండలంలోని కుమ్మరిపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు రిజిష్టరు, సాధారణ సెలవు రిజిష్టర్లు పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులతో పాటు కూర్చుని పాఠాలు విన్నారు. అనంతరం పాఠాలు అర్థమవుతున్నాయా? లేదా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇప్పటి నుండి పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. 9వ తరగతి విద్యార్థులకు ఇప్పటి నుండే పదవ తరగతి సిబస్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. 8,9 మరియు 10వ తరగతి విద్యార్థులకు ప్రతి సబ్జెక్ట్‌లో మంచి మార్కులు సాధించేలా కృషి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనం, స్టోర్ రూంలను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసుదన్, డీఈవో జగన్‌మోహన్‌రెడ్డి, డీపీవో దేవరాజు, ఎంపీడీవో రవీందర్‌రెడ్డి, కేజీబీవీ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.


కుమ్మరిపల్లి కస్తూర్బాలో పాఠాలు వింటున్న కలెక్టర్ , డీఈవో


పాఠాలు బోధిస్తున్న కలెక్టర్


మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న కలెక్టర్

జిల్లా వ్యాప్తంగా ముసురు

జగిత్యాల, జూలై 20 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా వ్యాప్తంగా శనివారం ముసురు వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. ప్రస్తుత సీజన్‌లో ఎడతెరిపి లేకుండా ముసురు వర్షం కురవడం తొలిసారిగా కురిసింది. కుంటలు, చెరువులు, చిన్న నీటివనరులు, ప్రాజెక్టుల్లోకి నీరు చేరుతోంది. జిల్లా వ్యాప్తంగా ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సగటున 21.8 మిల్లీ మీటర్ల వర్షం పడింది. జిల్లాలో అత్యధికంగా సారంగాపూర్‌లో 40.3 మిల్లీమీటర్లు, మల్లాపూర్‌లో 37.8 మిల్లీ మీటర్లు, అత్యల్పంగా కోరుట్ల మండలం అయిలాపూర్‌లో 6.8 మిల్లీ మీటర్లు, మెట్‌పల్లి మండలం జగ్గసాగర్‌లో 10.3 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. అదేవిదంగా రాయికల్‌లో 33.8 మిల్లీ మీటర్లు, ధర్మపురి మండలం బుద్దేశ్ పల్లి, నేరేళ్లలో 32.8, బీర్‌పూర్ మండలం కొల్వాయి 32.5, ధర్మపురి మండలం జైనాలో 26.3, కోరుట్లలో 25.5, వెల్గటూరులో 25.3, ఎండపల్లి మండలం గుల్లకోటలో 24.8, మేడిపల్లి, బుగ్గారం మండలం సిరికొండలో 24.3, మెట్‌పల్లిలో 23.8, జగిత్యాల రూరల్ మండలం పొలాసాలో 22.5, మల్లాపూర్ మండలం రాఘవపేటలో 21.5, భీమారం మండలం మన్నెగూడెంలో 20.5, పెగడపల్లిలో 20.3, ఇబ్రహీంపట్నం మండలం గోదూర్‌లో 20.0, ఎండపల్లి మండలం మారేడుపల్లిలో 19.3, జగిత్యాలలో 19.0, కొడిమ్యాల మండలం పూడూరు, కొడిమ్యాల మండలం తిరుమలాపూర్‌లో 18.0. మల్యాలలో 17.3, కథలాపూర్ 17.0, ఎండపల్లి 16.8, మల్యాల మండలం మద్దుట్లలో 16.5, భీమారం మండలం గోవిందారంలో 16.0, గొల్లపల్లిలో 15.8, మెట్‌పల్లి మండలం జగ్గసాగర్‌లో 10.3, కోరుట్ల మండలం అయిలాపూర్‌లో 6.8 మిల్లీ మీటర్ల వర్షం కురిసినట్లు రికార్డు నమోదైంది. వర్షం వల్ల ఎలాంటి నష్టం జరగలేదు. కాగా రోజంతా ముసురు వర్షం వల్ల సాధారణ జనజీవనానికి కొంత అంతరాయం ఏర్పడింది. గిరాకీలు సన్నగిల్లి వ్యాపారులు నిరాశకు గురయ్యారు. విద్యార్థులు పాఠశాలలకు, ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడ్డారు.


జగిత్యాలలో టవర్ సర్కిల్ వద్ద జలమయమైన రహదారి

వేతన బకాయిలు చెల్లించాలి

- గ్రామ పంచాయతీ కార్మికుల భిక్షాటన

వెల్గటూర్, జూలై 20: తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు పంచాయతీ కార్మికులు వెల్గటూర్ మండల కేంద్రంలో యూనియన్ అధ్యక్షుడు గాజుల రాజయ్య ఆధ్వర్యంలో భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు నెలల బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, జీవో నెంబరు 60 ప్రకారం వేతనాలు సవరించి పర్మినెంట్ చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా గ్రామ పంచాయితీ సిబ్బందికి 010 పద్దు ట్రెజరీ ద్వారా వేతనాలు బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రతి నెలా పెండింగ్ లేకుండా వేతనాలు చెల్లించాలని అన్నారు. కార్యక్రమంలో మ్యాకల పోచయ్య, లింగయ్య, రాజయ్య, గంగయ్య, భూమయ్య, గంగారాం, మల్లయ్య పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి


మద్దులపల్లి అగన్‌వాడీలో మరుగుదొడ్డి నిర్మాణానికి శంకుస్థాపన

పెగడపల్లి, జులై 20 : పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని పెగడపల్లి ఎంపీడీవో ఎ.శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మద్దులపల్లి, ల్యాగలమర్రి, పెగడపల్లి, లింగాపూర్, దీకొండ, ఆరవెల్లి, నంచెర్ల, నామాపూర్ గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాలలో మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శనివారం ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలన్నారు. గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టి స్వచ్ఛగ్రామాలుగా ఉంచాలన్నారు. ప్రజలు వీధుల్లో చెత్తాచెదారం వేయకుండా పంచాయతీ సిబ్బందికి సహకరించాలన్నారు. ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమాలలో పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, ప్రవీణ్, లావణ్య, మహేష్, అంగన్‌వాడీ టీచర్లు , ఆయాలు తదతరులు పాల్గొన్నారు.

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల అర్బన్, జూలై 20: యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని స్థానిక అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో జగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు బోగోజీ ముఖేష్ ఖన్నా ఆధ్వర్యంలో డ్రగ్స్ ఫ్రీ సొసైటీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీవన్‌రెడ్డి డ్రగ్స్ ఫ్రీ సొసైటీ పేరిట రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నియంత్రణకు కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. మనిషి జీవితాన్ని నిర్వీర్యం చేసే డ్రగ్స్ మహమ్మారికి యువత దూరంగా ఉండాలన్నారు. ఇంటర్మీడియట్ దశ విద్యార్థి జీవితంలో అత్యంత ప్రధానమైందని, స్వీయ ఆలోచనలకు ఈ దశ వేదిక అన్నారు. మన ఆలోచనలను బట్టే మన భవిష్యత్ రూపుదిద్దుకుంటుందన్నారు. ఒకనాడు మత్తుకొరకు స్మోకింగ్ అనేది ఫ్యాషన్‌గా ఉండేదని, దాని స్థానంలో డ్రగ్స్ మహమ్మారి అలవాటై ఒక వ్యసనంగా మారడం దురదృష్టకరం అన్నారు. ప్రస్తుతం ఉన్న విద్యార్థుల్లో డ్రగ్స్‌పై చైతన్యం పూర్తి అవగాహన ఉందని, విద్యార్థులు నిరాశ,నిస్పృహలకు లోనవకుండా జీవితంలో ఉన్నత స్థానానికి చేరేందుకు ముందుకు సాగాలన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు నైపుణ్యం ప్రధానమని, అలాంటి నైపుణ్యానికి పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని ఏర్పాటు చేయనుందన్నారు. విద్యార్థులు చెడుకు ఆకర్షితులై జీవితాలను నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మాదకద్రవ్యాల విషయంలో కఠినంగా వ్యవహరిస్తుందని, ఆఖరికి గుట్కాను సైతం రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిందన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ విద్య పట్ల దృష్టిసారించాలని సూచించారు. ప్రభుత్వం కల్పించే అవకాశాలను అందిపుచ్చుకొని ముందుకు సాగాలన్నారు. విద్యతోనే భవిష్యత్ సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ అడువాల జ్యోతి, మున్సిపల్ మాజీ ఛైర్మెన్ గిరి నాగభూషణం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మీ దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



డ్రగ్స్ ఫ్రీ సొసైటీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జీవన్‌రెడ్డి తదితరులు

వస్త్ర పరిశ్రమలో సంక్షోభాన్ని పరిష్కరించాలి

- బీజేపీ నాయకుల డిమాండ్
- ఒక్కరోజు దీక్షకు పలువురు నాయకుల మద్దతు

సిరిసిల్ల రూరల్, జూలై 20: సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడంతో పాటు అసాములు, కార్మికులకు ఉపాధి కల్పించి విద్యుత్ సబ్సిడీని కొనసాగించాలని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి రెడ్డబోయిన గోపి, కరీంనగర్ పార్లమెంటరీ కో కన్వీనర్ అడెపు రవీందర్‌లు డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని సెస్ కార్యాలయం ఎదుట శనివారం భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఒక రోజు దీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దీక్షలో కూర్చున్న బీజేపీ నాయకులకు చేనేత వస్త్ర వ్యాపార సంఘం పాలిస్టర్ వస్త్ర ఉత్ప త్తిదారుల సంఘం, కాటన్ ఉత్పత్తి దారుల సంఘం, అసాముల సమన్వయ కమిటీ సంఘం, డైయింగ్ అసాముల సంఘం నాయకులు దీక్ష శిబిరాన్ని సంద ర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వస్త్ర పరిశ్రమ మనుగడ కోసం ఉచిత విద్యుత్ కావాలని, అలాగే మరమగ్గాల కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇ వ్వాల్సిన పది శాతం యారన్ సబ్సిడీతో పాటు కార్మికుల కోసం ఏర్పాటు చేసిన వర్కర్‌టు ఓనర్ పథకాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మరమగ్గాల పరిశ్రమకు సంబంధించిన కరెంట్ పాత బకాయిలను మాఫీ చేయడంతో పాటు బతుకమ్మ చీరలకు సంబంధించిన పెండింగ్ బకాయిలను ఒకేసారి చెల్లించాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు కొత్త అర్డర్లను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడంతో పాటు నెలకొన్న సంక్షోభాన్ని పరిష్కరించాలని కోరారు. సిరిసిల్లలో ఎనిమిది నెలలుగా ఉపాధి లేక ఆత్మహత్యలకు పాల్పడ్డ కార్మిక కుటుంబా లను రాష్ట్ర ప్రభుత్వం అదుకోవడంతో పాటు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొండ నరేష్, మోర రవి, గాజుల సదానందం, కోడం అనంద్ బాబు, దుమాల శ్రీకాంత్, గాజుల వేణు, మేర్గు శ్రీనివాస్, కోడం రవి, సుంచు ప్రకాష్, కోడం శ్రీనివాస్, తవుటు రాజలింగం, వడ్నా ల శ్రీకాంత్, వేముల రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.


దీక్షలో పాల్గొన్న బీజేపీ నాయకులు

జిల్లా సదస్సును విజయవంతం చేయాలి

జమ్మికుంట రూరల్, జూలై 20: రవాణా రంగ కార్మికుల సమస్యలపై మంగళవారం కరీంనగర్‌లో నిర్వహిస్తున్న జిల్లా సదస్సును విజయవంతం చేయాలని పబ్లిక్, ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పున్నం రవి అన్నారు. జమ్మికుంటలో శనివారం 200మంది ట్రాలీ ట్రాన్స్‌పోర్టు డ్రైవర్లు సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా పున్నం రవి వారికి కండువా కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోటారు రవాణ రంగ కార్మికులను పట్టించుకోవడం లేదన్నారు. కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు కార్మికులకు అందేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. డ్రైవర్లకు ఉరితాడుగా మారిన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డిజిల్, ఇన్సూరెన్స్, ఫిటెనెస్ ధరలు తగ్గించాలన్నారు. ఐదు లక్షల ప్రమాద బీమా ఏ షరతు లేకుండా వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే డిమాండ్లు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం పట్టించుకోకుంటే ఆందోళనలు చేస్తామని తెలిపారు. కరీంనగర్‌లోని కోతిరాంపూర్‌లో గల ముకుందా లాల్ మిశ్రా సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం నిర్వహించే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు చెలికాని శ్రీనివాస్, మౌటం రఘు, ప్రధాన కార్యదర్శి పూలవేన కుమార్, పర్లపల్లి పవన్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ శాఖలో 70 మంది ఉద్యోగుల బదిలీ

- త్వరలో సబ్ రిజిస్ట్రార్లకు స్థానచలనం?

కరీంనగర్ క్రైం, జూలై 20: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలో 70 మంది ఉద్యోగుల బదిలీలు జరిగాయి. ఈ మేరకు శనివారం కౌన్సెలింగ్ నిర్వహించిన అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి జిల్లాలోని 14 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల్లో 46 మంది జూనియర్ అసిస్టెంట్లు, ముగ్గురు షరాఫ్‌లు, 21 మంది అటెండర్లను బదిలీ చేశారు. త్వరలోనే ఉమ్మడి జిల్లాలోని 14 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోని పలువురు సబ్‌రిజిస్ట్రార్లు, సీనియర్ అసిస్టెంట్లకు కూడా బదిలీలు జరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. దీర్ఘకాలంగా ఒకేచోట విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను బదిలీ చేశారు. ఉమ్మడి జిల్లాలోని 14 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ముగ్గురు మాత్రమే రెగ్యులర్ సబ్‌రిజిస్ట్రార్‌లు ఉండగా మిగతా 11 చోట్ల సీనియర్ అసిస్టెంట్లు ఇన్‌చార్జి సబ్ రిజి స్ట్రార్లుగా పనిచేస్తు న్నారు. ఈ 11 చోట్ల రెగ్యులర్ సబ్ రిజిస్ట్రార్లను నియమించే అవ కాశముంది. ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్లున్న చోట్ల భారీఎత్తున అవినీతి జరుగుతున్నట్లు ఆరోప ణలు వస్తున్నాయి. ఇప్పటికైనా రెగ్యులర్ సబ్ రిజిస్ట్రార్లను నియ మించి కార్యాలయాల్లో అవినీతి జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికుడి ఆత్మహత్య

జ్యోతినగర్, జూలై 20: ఎన్టీపీసీలో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్న పన్నాల శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానిక అన్నపూర్ణ కాలనీకి చెందిన శ్రీనివాస్ గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. పురుగుల మందు తాగి అస్వస్థతకు గురైన శ్రీనివాస్‌ను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్‌లోని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మరణించారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఎన్టీపీసీ పోలీ సులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అనారోగ్య కార ణాలతో ఆత్మహత్యకు పాల్పడినట్టు పోలీసులు భావిస్తున్నారు.

బావిలో పడ్డ నక్కలు

- సురక్షితంగా బయటకు తీసిన ఫారెస్ట్ అధికారులు


అధికారులు బయటకు తీసిన నక్క

కథలాపూర్, జూలై 20: మండలంలోని బొమ్మెనలో శనివారం ఓ రైతు బావిలో రెండు నక్కలు పడ్డాయి. రైతు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో కొడిమ్యాల డిప్యూటీ రేంజ్ అధికారి ముషీర్ అహ్మద్ నేతృత్వంలో నక్కలను సురక్షితంగా బయటకు తీశారు. బీట్ అధికారి మధుసూదన్, వాచర్లు గంగాధర్, ఎర్రయ్య, నల్లగొండం స్థానిక రైతులతో కలిసి వలల సహాయంతో బయటకు తీసి ఫారెస్ట్‌లోకి వదిలి పెట్టారు. దీంతో సమీప అడవుల్లోకి పరుగులు పెట్టాయి.

రెండు కార్లు ఢీ: నలుగురికి గాయాలు


కల్వర్టులోకి దూసుకు పోయిన కారు

సుల్తానాబాద్, జూలై 20: పట్టణంలోని రాజీవ్ రహదారిపై శనివారం రెండు కార్లు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఓ కారు రాజీవ్ రహదారి పక్కనున్న కల్వర్టులో పడిపోయింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. స్థాని కులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ నుంచి ఓ కుటుంబం వైద్య చికిత్స నిమిత్తం కరీం నగర్‌కు వెళ్లింది. తిరిగి శనివారం మహదేవ్‌పూర్‌కు వెళుతున్నారు. ఈ క్రమంలో వారి కారు సుల్తానాబాద్ పట్టణంలోని ఓ పెట్రోల్ బంక్ సమీపం నుంచి వెళ్తుండగా పెద్దపల్లి నుంచి కరీంనగర్ మార్గం లో వెళుతున్న మరో కారు యూటర్న్ తీసుకుంటూ వేగంగా ఢీకొ ట్టింది. దీంతో కారు రోడ్డు పక్కన గల కల్వర్టులో పడి పోయింది. ప్రమాదంలో కారులోని ఇద్దరు మహిళలు, ఇద్దరు పురు షులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

ద్విచక్ర వాహనాలు ఢీ: యువకుడి మృతి


రాజేందర్(ఫైల్)

దండేపల్లి, జూలై 20: దండేపల్లి మండ లం కన్నెపల్లిలో సదానందయ్య స్వామి ఆలయ సమీపంలో ప్రధాన రహదారిపై శుక్రవారం రాత్రి ఎదురె దురుగా ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో యువ కుడు మృతి చెందాడు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామా నికి చెందిన వేల్పాల రాజేందర్ (39) మండలంలోని గూడెం షిర్డీ సాయి బాబా ఆలయంలో కుటుంబ సమేతంగా పని చేస్తున్నాడు. పనుల నిమిత్తం శుక్రవారం రాత్రి అత డితో పని చేసే పుల్లూరి నరేష్‌తో కలిసి బైక్‌పై లక్షెట్టిపేట వెళ్లారు. తిరిగి గూడెం ఆలయం వైపునకు వస్తుండగా గూడెం నుంచి లక్షెట్టిపేట కరీంనగర్ చౌరస్తా వైపునకు వేగంగా వచ్చిన బైక్ ఎదు రుగా వస్తున్న రాజేందర్ బైక్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో రాజేం దర్ రోడ్డుపై పడడంతో తలకు తీవ్ర గాయాల య్యాయి. లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాజేందర్ మృతి చెందాడు. రాజేందర్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రా జేందర్ భార్య శారద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నా మని ఎస్సై ఉదయ్‌కిరణ్ తెలిపారు.

పాతకక్షలతో గొడ్డలితో దాడి

- ఒకరికి తీవ్ర గాయాలు

మానకొండూర్, జూలై 20: మండలంలోని దేవంపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి పాతకక్షలను దృష్టిలో పెటుకొని ఓ వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన యువకుడు, అతడి తండ్రి గొడ్డలతో దాడికి పా ల్పడ్డ సంఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యా యి. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. దేవంపల్లి గ్రామానికి చెం దిన గాడిచర్ల తిరుపతి అనే వ్యక్తి, అదే గ్రామానికి చెందిన గాడిచ ర్ల రాజు అనే వ్యక్తుల ఇళ్లు ప్రక్కపక్కనే ఉన్నాయి. ఇంటి వద్ద గ ల మూడు గజాల భూమి విషయంలో గతంలో గొడవలతో పం చాయతీ జరిగింది. కాగా శుక్రవారం రాత్రి గ్రామంలో వంశీ, గాడిచ ర్ల సాయికుమార్ అనే వ్యక్తులు ఒక్క దగ్గర ఉన్నాడు. ఆ సమయంలో గాడిచర్ల తిరుపతి వ్యక్తి గత పనిపై వెళుతూ రాత్రి అయింది ఇంటికి వెళ్లు అంటూ వంశీని మందలించినట్లు తెలిపా రు. దీంతో సాయికుమార్ పాతకక్షలను దృష్టిలో పెట్టుకొని ఇంటికి వెళ్లి తండ్రి రాజుతో కలిసి గొడ్డలి పట్టుకొని అకస్మాత్తుగా తిరుప తి భుజం, వీపుపై మూడు చోట్ల దాడికి పాల్పడ్డారు. అనంతరం పారిపోయినట్లు స్థానికులు తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ తిరు పతిని కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి త రలించారు. తిరుపతి సోదరుడు రమేశ్ ఫిర్యాదు మేరకు కేసు ద ర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఏసీడీపీ పనులపై ఆడిట్ కొరడా

నిబంధనలకు విరుద్ధంగా విడుదలైన నిధుల రికవరీకి ఆదేశాలు ▸ ఎన్నికల ముందు అడ్డగోలుగా కేటాయింపులు

▸ నిబంధనలు గాలికి..గుడ్డిగా ప్రొసీడింగ్‌లు



రికవరీకి ఆదేశించిన ఎల్‌ఐసీ ఏజెంట్ల భవనం

కోల్‌సిటీ, జూలై 20: నియోజకవర్గాల అభివృద్ధి పనుల్లో నిబంధనల ఉల్లంఘనలపై రాష్ట్ర ఆడిట్ విభాగం కొరడా ఝుళిపించింది. ఎన్నికలకు ముందు నిబంధనలను గాలికివదిలి ఇష్టారాజ్యంగా నిధులు కేటాయించడం, ప్రైవేట్ వ్యక్తులకు, సంస్థలకు ఎలాంటి హామీ పత్రాలు లేకుండా నిధులు ఇవ్వడాన్ని ఆడిట్ తప్పుపట్టింది. రామగుండం నియోజకవర్గ పరిధిలోని కార్పొరేషన్ ఏరియాలో జరిగిన రెండు పనులకు చెల్లించిన బిల్లుల రికవరీకి అకౌంటెంట్ జనరల్(ఆడిట్) ఆదేశాలు జారీ చేసింది. ఆడిట్ అభ్యంతరాలతో అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం ప్రస్తుతం జరుగుతున్న పనులు, టెండర్ల దశలో ఉన్న పనులపై దృష్టి పెట్టింది. నిబంధనలు అమలు చేస్తేనే పనుల కేటాయింపులు ఉంటాయంటూ స్పష్టం చేస్తుంది. ఇప్పటికే నిధులే లేని నియోజకవర్గ అభివృద్ధి పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. ఒక్కో పనికి ఐదారుసార్లు టెండర్లు పెట్టినా స్పందన కరువైంది.

● ఎన్నికల సమయంలో..

కొవిడ్‌తో రెండేళ్ల నియోజకవర్గ అభివృద్ధి పనులు (సీడీపీ) ఆపిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో మూడు కోట్ల రూపాయలు కేటాయించింది. రామగుండం నియోజకవర్గ పరిధిలోని కార్పొరే షన్‌లోనే 116పనులకు కేటాయింపులు జరిగాయి. వీటిలో కుల సంఘాలు, కళా సంఘాలు, దేవాలయాల్లో మండపాలు, యు వజన సంఘాలు, గణపతి మండపాలు, వ్యాపారవర్గాల అసోసియేషన్లు, మహిళా సంఘాల భవనాల వరకు కేటాయింపులు చేశారు. ఇందులో కొన్ని పనులను మ హిళా సంఘాల పేర నామినేషన్లపై కేటాయించారు. పలు పనులకు టెండర్లు పెట్టారు. వీటిలో కొన్ని పనులు ప్రారం భం కాగా కొన్నింటికి టెండర్లు పూర్తయ్యాయి. మరో 30 పనులకు టెండర్ల దశలోనే ఆగిపోయాయి.

● కేటాయిపునకు సంబంధించి..

సీడీపీ నిధుల కేటాయింపునకు సంబంధించి ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. ఈ నిధులను ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలకు కేటాయించాల్సి ఉంటుంది. ఒక వేళ ప్రైవేట్ సంస్థలకు కేటాయింపులు జరిగితే సదరు ఆస్థి, స్థలాలు ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉంటుంది. రామగుండం నియోజకవర్గంలో నిధులు కేటాయించిన ప్రాంతాల్లో మెజార్టీగా భూముల సమస్య ఉంది.

● రెండు పనుల నిధులు..

రామగుండం అర్బన్‌లో సీడీపీ నిధులతో జరిగిన రెండు పనుల నిధుల రికవరీకి ఏజీ ఆడిట్ ఆదేశాలిచ్చింది. గోదావరి ఖని సప్తగిరికాలనీలో నిర్మాణం పూర్తయిన ఎల్ఐసీ ఏజెంట్స్ అసోసియేషన్ భవనం, గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ భవనాల్లో జరిగిన చెల్లింపులను రికవరీ చేయాలంటూ చీఫ్ ప్లానింగ్ అధికారి రామగుండం కమిషనర్‌కు లేఖ పంపారు. ఇప్పటికే చెల్లింపులు జరిగిపోవడంతో అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. ఈ రికవరీలు జరిగితే పనుల సిఫార్సు చేసిన అధికారులు కూడా బాధ్యులయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా ఇంజనీరింగ్ విభాగం ఇందులో ముందస్తుగా నిబంధనల ప్రకారం వ్యవహరించలేదనే ఆరోపణలు న్నాయి. ఏజీ ఆడిట్ ఆదేశాలతో అప్రమత్తమైన సీపీఓ కార్యా లయం బిల్లుల చెల్లిం పులకు వెళుతున్న ఫైళ్లను తిప్పి పంపుతుంది. నిర్మాణాలు జరిగిన స్థలాలు ప్రభుత్వంది అయితేనే చెల్లింపులు చేస్తామని ఖరాఖండిగా పేర్కొంటోంది. ప్రభుత్వ, సింగరేణి స్థలాల్లో జరిగిన నిర్మాణాలకు ఓకే చెబుతున్న సీపీవో కార్యాలయం ప్రైవేట్ స్థలాల్లో జరిగిన నిర్మాణాల విషయంలో అభ్యంతరాలు చెబుతోంది. దీంతో పనులు మొదలు పెట్టని కాంట్రాక్టర్లు వెనుకడుగు వేస్తున్నారు.

కొన్ని అసోసియేషన్లు, వ్యాపార సంఘాలు, కుల సంఘాలకు పట్టా భూములు ఉన్నాయి. వాటిని చందాల సొమ్ము పోగేసి కొనుగోలు చేశారు. ఈ నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి అప్పగించేందుకు సిద్ధంగా లేరు. ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ అవసరాలకు వినియోగించు కునేలా పూర్తి స్థాయి హక్కులు ఇవ్వాల్సి ఉంటుంది. ముందస్తు చర్యలు తీసుకోకుండానే జిల్లా యంత్రాంగం ప్రొసీడింగ్‌లు జారీ చేసింది.

● ఆరు సార్లు టెండర్లు పెట్టినా..

ఏసీడీపీ నిధులను సాధారణంగా ప్రజా అవసరాలు తీర్చే పనులకు కేటాయింపులు చేస్తారు. మౌలిక వసతులు, తాగునీరు, పాఠశాలలు వంటి పనులకు కేటాయింపులు చేస్తారు. 20శాతం నుంచి 30శాతం మేర కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు కేటాయిస్తారు. ఎన్నికలకు ముందు జిల్లాలో దాదాపుగా మెజార్టీ కుల సంఘాలకు కేటాయింపులు చేశారు. రామగుండం నియోజకవర్గంలో ఒక్కో కుల సంఘానికి ఏరియాల వారీగా భవనాలకు నిధుల కేటాయింపులు చేశారు. ఇప్పుడు ఆడిట్ అభ్యంతరాలు వ్యక్తం కావడం, నిధులు విడుదల కాకపోవడంతో పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సుమారు 30 పనులకు ఐదారు సార్లు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు టెండర్లు దాఖలు చేయడం లేదు.

● జిల్లా అంతటా ప్రభావం..

సీడీపీ పనులకు సంబంధించి నిబంధనలు కఠినతరం కావడంతో జిల్లాలో ఎన్నికలకు ముందు కేటాయించిన పనులపై ప్రభావం పడనున్నది. అప్పటి ప్రజాప్రతినిధుల ఒత్తిడితో ఎన్నికల వేళ జిల్లా అధికారులు కూడా ప్రొసీడింగ్‌లు జారీ చేశారు. ఇప్పుడు పనులు చేయించేందుకు అధికారులు వెనుకడుగు వేసున్నారు. సీపీవో కార్యాలయంలో నిబంధనల విషయంలో కచ్చితంగా వ్యవహరిస్తున్నారు.

హుజూరాబాద్ ఆస్పత్రిలో వైద్యుల కొరత

- ఇటీవల ఏడుగురు బదిలీ.. వారి స్థానంలో వచ్చింది ముగ్గురే.. - ఇబ్బంది పడుతున్న ప్రజలు



హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రి

హుజూరాబాద్, జూలై 20: హుజూరాబాద్ ప్రాంతానికి పెద్దదిక్కుగా ఉన్న ఏరియా ఆస్పత్రిలో రెండ్రోజుల క్రితం సాధారణ బదిలీల్లో ఏడుగురు వైద్యులు వివిధ ప్రాంతాలకు బదిలీ అయ్యారు. వారి స్థానంలో ముగ్గురిని మాత్రమే నియమించారు. దీంతో వైద్య సేవలు అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. హుజూరాబాద్ డివిజన్‌లో ఏడు మండలాలకు ఒకటే ఏరియా ఆస్పత్రి ఉండడంతో అందులో డాక్టర్ల కొరత ఏర్పడింది. ఈ ఆస్పత్రిలో ప్రసవాలు, శస్త్ర చికిత్సలు విరివిగా జరిగేవి. గైనకాలజిస్టు డాక్టర్ వాణిలత, సివిల్ సర్జన్ శ్రీకాంత్‌రెడ్డి, పల్లవి, శ్రీనివాస్, మహిపాల్‌ను కరీంనగర్‌కు, డాక్టర్ ప్రత్యూషను పరకాల, డాక్టర్ అర్చనను వర్ధన్నపేటకు బదిలీ చేశారు. వీరి స్థానంలో హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రికి గైనకాలజిస్టు వైద్యులుగా డాక్టర్ నిశ్చలరెడ్డి, పిల్లల వైద్యులుగా సుభాంగిని, జనరల్ మెడిసిన్ వైద్యుడి రాజేష్ వచ్చారు. సోమశేఖర్ అనే వైద్యుడు కూడా బదిలీ కానున్నట్లు తెలిసింది. హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రిలో ఏకైక సర్జన్‌గా ఉన్న శ్రీకాంత్‌రెడ్డిని కరీంనగర్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో సర్జన్ రాలేదు. ఇప్పటికైనా రాష్ట్ర వైద్యాధికారులు, కలెక్టర్ పమేలా సత్పతి స్పందించి హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

గీత కార్మికుడికి తీవ్రగాయాలు

జగిత్యాలరూరల్, జూలై20: జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామానికి చెందిన తాళ్ల బుచ్చిమల్లు శనివారం ఉదయం వృత్తిరీత్యా తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుంచి కిందపడి తీవ్ర గాయాలపాయ్యాడు. కుటుంబ సభ్యులు జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

ఇద్దరిపై కేసు నమోదు

జమ్మికుంట, జూలై 20: ఓ కాంట్రాక్టు పనిలో వ్యాపార భాగస్వామిగా చేర్చుకుంటామని రూ.82లక్షలు తీసుకొని మోసగించిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వరంగంటి రవి తెలిపారు. ఇచ్చిన డబ్బులు అడిగితే మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, ఎర్రంరాజు సురేందర్‌రాజు అనే వ్యక్తులు తనని చంపుతామని బెదిరింపులకు గురి చేస్తున్నారని, ఆబాది జమ్మికుంటకు చెందిన బాసని పాపిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు. ఈ విషయంపై మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావును వివరణ కోరగా తాను ఎవరి దగ్గర డబ్బులు తీసుకోలేదని చెప్పారు. తనకు చెడ్డ పేరు తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురిపై కేసు

పాలకుర్తి, జూలై 20: బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కన్నాల టోల్ ప్లాజా వద్ద గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు బసంత్‌నగర్ ఎస్ఐ ఆర్ స్వామి శనివారం తెలిపారు. ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా మధ్యాహ్నం ముగ్గురు వ్యక్తులు రెండు బైక్‌ల పై అను మానాస్పదంగా కనిపించారని చెప్పారు. అదుపులోకి తీసుకొని విచారించగా రామగుండం గ్రామానికి చెందిన బానోత్ రమేష్ , గుగులోత్ రాజేష్‌నాయక్, ఈసాల తక్కళ్లపల్లికి చెందిన గాలిపెల్లి నిఖిల్ గంజాయిని తోకల సిద్ధార్థ నుంచి కొనుగోలు చేశామని ఒప్పుకున్నారని తెలిపారు. సుమారు 242 గ్రాముల గంజాయి , రెండు బైకులు, సెల్ ఫోన్‌లు స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

ఇద్దరు సీఐల బదిలీలు

కరీంనగర్‌క్రై, జూలై 20: కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఇద్దరు సీఐలను బదిలీ చేస్తూ శనివారం ఉత్తర్వులు వెలువడ్డాయి. మానకొండూర్ నూతన సీఐగా జి సదన్‌కుమార్‌ను నియామకం చేయగా ఇప్పటి వరకు మానకొండూర్ సీఐగా పనిచేస్తున్న ఎం రాజ్‌కుమార్‌ను మల్టీజోన్-1 ఐజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఉత్వర్లుల్లో పేర్కొన్నారు. ఈనెల 6న మల్టీజోన్-1 ఐజీపీ కార్యాలయంలో వెయిటింగ్‌లో ఉన్న సదన్‌కుమార్‌ను మానకొండూర్ సీఐగా, రాజ్‌కుమార్‌ను రామగుండంలో కమిషనరేట్‌లోని మంచిర్యాల టాస్క్‌ఫోర్స్ సీఐగా బదిలీ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మానకొండూర్ సీఐగా సదన్‌కుమార్‌ను నియామకం చేస్తూ ఉత్తర్వులు వెలువడటం గమనార్హం.

కాలువలు ఇలా.. సాగునీరు ఎలా?



డి90 కాలువలో మొక్కలు

చొప్పదండి, జూలై 20: చొప్పదండి మండలంలో పంటకాలువల పరిస్థితి అధ్వాన్నంగా మారింది. డి88, డి90 కాలువలకు ఏళ్లుగా మరమ్మతులు చేయకపోవడంతో పిచ్చి చెట్లతో నిండిపోయాయి. దీంతో చివరి ఆయకట్టుకు నీరు అందక రైతులు ప్రతిసారి ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో డి83 నుంచి 90 వరకు డిస్ట్రిబ్యూటరీ కాలువలు ఉండగా డి83, డి86 కాలువలు పెద్దపల్లి జిల్లాకు నీటిని సరఫరా చేస్తారు. మిగతా కాలువల ద్వారా మండల పరిధిలో వ్యవసాయ భూములకు నీరు అందుతుంది. అధికారులు స్పందించి కాలువలకు మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు

ఎస్సారెస్పీకి పెరిగిన వరద

- ప్రాజెక్టులోకి 18,275 క్యూసెక్కుల నీరు రాక

జగిత్యాల, జూలై 20 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వరద నీరు రాక పెరుగుతోంది. ప్రాజెక్టు నీటి మట్టం క్రమంగా పెరగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో పాటు, బాబ్లీ గేట్లు ఎత్తివేయడంతో ఎస్సారెస్పీలోకి 18,275 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు నీటి నిల్వ 90.323 సామర్థ్యానికి శనివారం ప్రస్తుతం 17.662 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గత ఏడాది ఇదే సమయానికి ప్రాజెక్టులో 28.541 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జూన్ 1వ తేదీ నుంచి ఇప్పటివరకు ప్రాజెక్టులోకి 12.163 టీఎంసీల వరద నీరు వచ్చి చేరగా, 2.021 టీఎంసీల నీటిని వివిధ అవస రాల నిమిత్తం వ్యయం చేశారు.



శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి చేరిన వరదనీరు

ధర్మపురి వద్ద స్వల్పంగా పెరిగిన గోదావరి



ధర్మపురి వద్ద పారుతున్న గోదావరి

ధర్మపురి, జూలై 20: ధర్మపురి వద్ద గోదావరి నది నీటి మట్టం శనివారం స్వల్పంగా పెరిగింది. గోదావరి ఎగువ ప్రాంతాల్లో కురిసి న వర్షాలకు ప్రవహిస్తున్న నీరు నదిలో చేరుతోంది. కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టుకు సంబం ధించిన 8, 9, 11 వ నెంబర్ గేట్లు ఎత్తి వేశారు. సాయంత్రం 6-30 గంటల వరకు అధికారులు గోదావ రి దిగువకు 11,016 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. దీంతో ప్రస్తుతం గోదావరి నీటి ప్రవాహం స్వల్పంగా పెరిగింది. ఎగువ వైపు ఉన్న సత్యవతి గుండం నుంచి దిగువ రాయపట్నం వైపు వరద ప్రవాహం కొనసాగుతోంది. ధర్మపురి వద్ద ఉసిరిక వాగు ఆనుకుని నీటి ప్రవాహం ఉంది. వాగు దాటి అటు వైపు వెళ్లలేని పరిస్థితి ఉంది. చిన్న గడ్డె నీటిలో మునిగిపోగా, మంచి నీటి బావి చుట్టూ ఆనుకుని నీటి ప్రవాహం ఉంది. గోదావరి వరద పరిస్థితి గురించి ధర్మపురి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, మండల తహసీల్దార్ కృష్ణచైతన్య ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. గోదావరి నదీ పరిసర గ్రామాలైన ఆరెపల్లి, దొంతాపూర్, రాజారం, దమ్మన్నపేట, ధర్మపురి, తిమ్మాపూర్, రాయపట్నం గ్రామాలకు చెందిన ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. రైతులు, వ్యవసాయ కూలీలు, పశువుల కాపర్లను గోదావరి నదీ వైపు వెళ్లకుండా అప్రమత్తం చేశారు. ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ ఉదయ్ కుమార్, పోలీస్ సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేశారు.

ధర్మపురిలో భక్తుల రద్దీ

- మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రత్యేక పూజలు



మొక్కులు చెల్లించుకుంటున్న మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

ధర్మపురి, జూలై 20: ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. సుదూర ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించారు. అక్కడి నుంచి భక్తులు నేరుగా శ్రీ క్ష్మీ నృసింహ స్వామి, అనుబంధ ఆలయాలకు చేరుకున్నారు. స్వామి దర్శనం క్యూలైన్‌లో నిలబడి ఆలయాల్లోకి ప్రవేశించారు. భక్తులు వివిధ రకాల పూజల టిక్కెట్లు కొనుగోలు చేశారు. అభిషేకాది పూజలు, కుంకుమ అర్చనలు, నిత్య కళ్యాణం పూజలు చేయించారు. యమధర్మరాజు ఆలయం వద్ద భక్తులు గండ దీపంలో నూనె పోసి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. అద్దాల మండపంలో స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. రావి చెట్టు ఆంజనేయ స్వామి చుట్టు భక్తులు ప్రదక్షిణాలు చేశారు. అందంగా పూలతో స్వామి వారలను అలంకరణ చేశారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, రమణాచారి, నరసింహ మూర్తి, వేదపారాయణదారు పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ, అభిషేక్ పౌరోహితులు బొజ్జ సంతోష్‌కుమార్, సంపత్ కుమార్, రాజగోపాల్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి శనివారం సందర్శించారు. స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ ఆ యనకు స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు బహూకరించి సత్కరించారు.

కరీంనగర్ జైలును సందర్శించిన న్యాయసేవాధికార కార్యదర్శి

కరీంనగర్ క్రైం, జూలై 20: కరీంనగర్ జిల్లా జైలును శనివారం కరీంనగర్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కే వెంకటేష్ సందర్శించారు. జైలులో ఖైదీల యోగ క్షేమాలను, భోజన వసతులు, న్యాయ సేవా, ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తరువాత జైలులో కాంటీన్, జైలు ఆసుపత్రి, ములాఖత్, ఫోన్ సౌకర్యం, లైబ్రరి, వంటశాల, జైలు ఇండస్ట్రీలలో పనితీరు బాగా జరుగుతుందని అధికారులను అభినందించారు. ఖైదీలతో మాట్లాడుతూ పోక్సో యాక్టు, ఎన్‌డీసీఎస్, మోటార్‌వేహికల్ యాక్టు, సీనియర్ సిటిజన్ యాక్టు, 498-ఎ యాక్టు వంటి చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళా జైలును కూడా సందర్శించి మహిళా ఖైదీలతో మాట్లాడుతూ వారి కేసు వివరాలను, బాగోగులను, జైలులో వారికీ కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. జైలులో మహిళా ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు ప్రవేట్ లా యరును పెట్టుకునే స్తోమత లేని ఖైదీలకు ప్రభుత్వ లాయర్‌ను నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ కే శ్రీనివాస్, జైలర్స్ పి శ్రీనివాస్, బి రమేశ్, డిప్యూటీ జైలర్స్ ఏ శ్రీనివాస్‌రెడ్డి, ఎం సుధాకర్‌రెడ్డి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లాయర్ తణుకు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అప్పు చెల్లించమన్నందుకు మహిళ హత్య

- మృతదేహాన్ని గోనెసంచిలో మూటకట్టి బావిలో వేసిన నిందితులు

- హత్యలో పాల్గొన్న ముగ్గురి అరెస్టు

- వివరాలు వెల్లడించిన గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రమేశ్

మంథని, జూలై 20: తీసుకున్న అప్పును తిరిగి ఇవ్వమని అడినందుకు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రానికి చెందిన పెరుక రాజేశ్వరి(65) అనే మహిళను అదే గ్రామానికి చెందిన అమ్ము రజిత అలియాస్ లావణ్య, భర్త రవి అలియాస్ రమేష్, కుక్కముడి తిరుపతి ఈనెల 5న హత్య చేశారని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ తెలిపారు. మంథని పోలీసు స్టేషన్‌కార్యాలయంలో రాజేశ్వరి హత్యకు సంబంధించిన వివరాలను గోదావరిఖని ఏసీపీ రమేష్ శనివారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లావణ్య తన ఇంటి సమీపంలోని పెరక రాజేశ్వరి వద్ద లక్షా యాభై వేల రూపాయలు అప్పుగా తీసుకుంది. రాజేశ్వరి తరుచూ అప్పు డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగేది. దీంతో ఆగ్రహించిన లావణ్య ఈనెల 5వ తేదీన అప్పు ఇస్తానని రాజేశ్వరిని ఇంటికి పిలిచింది. అనంతరం భర్త రవి, మరో వ్యక్తి కుక్కముడి తిరుపతితో కలిసి ఇంట్లో గొంతు నులిమి చంపారు. అదే రోజు రాత్రి మృతురాలి ఒంటి ఉన్న నాలుగు తులాల బంగారు ఆభరణాలను తీసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని గోనె సంచిలో మూట కట్టి పారుపల్లి శివారులోని వ్యవసాయ బావిలో వేశారు. అనంతరం బంగారు ఆభరణాలను వరంగల్‌లో విక్రయించారు. అనంతరం 8వ తేదీన స్థానికులు వ్యవసాయ బావిలో మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు ముత్తారం ఎస్సై మధుసూదన్‌రావు సంఘటన స్థలానికి చేరుకున్నారు. తాడుతో కట్టి ఉన్న గోనసంచి మూటను బయటకు తీసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. 14వ తేదీన మృతదేహం పెరుక రాజేశ్వరిదిగా గుర్తించారు. అనంతరం విచారణ చేపట్టగా ముత్తారం గ్రామానికి చెందిన లావణ్య లక్షా యాభై వేల రూపాయలు మృతురాలు రాజేశ్వరి వద్ద అప్పుగా తీసుకున్నట్టు గుర్తించారు. అప్పు విషయంలో లావణ్యకు, రాజేశ్వరికి మధ్య గొడవలు జరిగాయి. పోలీసులు లోతుగా విచారణ చేపట్టగా రాజేశ్వరిని ఈ నెల 5వ తేదీన లావణ్య, ఆమె భర్త రవి అలియాస్ రమేష్, మరో వ్యక్తి కుక్కముడి తిరుపతి హత్య చేశారని తేలింది. ముగ్గురు నిందితులను శనివారం ఉదయం మంథని సీఐ వెంకటేశ్వర్లు, ముత్తారం ఎస్ఐ మధుసూదన్‌రావు అరెస్టు చేశారు. నిందితులను కోర్టులో హాజరుపరిచారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సీఐ, ఎస్ఐ, కానిస్టేబుల్స్ దుబాసి రమేష్, బాలగాని కిరణ్‌లను ఏసీపీ రమేష్ ప్రత్యేకంగా అభినందించారు.

ఐదుగురు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్ట్



మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్‌మహాజన్

సిరిసిల్ల క్రైం, జూలై20: ఉద్యోగాల కల్పన పేరుతో లోకల్ యాప్‌లో ప్రకటనలు ఇచ్చి సైబర్ మోసాలకు పాల్పడిన ఐదుగురు అంతర్ రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేశామని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసు కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. సిరిసిల్ల పట్టణంలోని సంజీవయ్యనగర్‌కు చెందిన దూస రమ్య ఉద్యోగం కోసం లోకల్ యాప్‌లో ప్రకటన చూసి ఫోన్ నంబరులో సంప్రదించింది. రూ.400 చెల్లించాలనడంతో ఫోన్ పే ద్వారా పంపింది. అనంతరం ఆమెకు ఫోన్ చేసిన నిందితులు జాబ్ వచ్చిందని ఐడీ క్రియేషన్ కోసం రూ.5 వేలు చెల్లించాలని నమ్మించారు. వెంటనే బాధితురాలు డబ్బు పంపింది. ఉద్యోగం ఎప్పుడు ఇస్తారని బాధితురాలు ఫోన్‌చేయగా మళ్లీ రూ.5 వేలు చెల్లించాలనడంతో పంపింది. ఆ తర్వాత ఆ ఫోన్ నంబరు రెస్పాన్స్‌లో లేకపోవడంతో సిరిసిల్ల టౌన్ పోలీస్‌స్టేషన్‌లో బాధితురాలు ఫిర్యాదు చేసింది. దీంతో ప్రత్యేక పోలీసు బృందం ద్వారా విచారణ చేపట్టగా సైబర్ మోసం వెలుగు చూసింది. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్ జిల్లా శారదానగర్‌లో ఎర్రబద్ది గోపి (31), సోమందేపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లికి చెందిన కురుబా అశోక్‌కుమార్ (18), కురుబా వరలక్ష్మి (21), బీచ్ అగ్నిపల్లికి చెందిన ఎం. బ్రహ్మేంద్ర (19), పుట్టపర్తి సత్యసాయి జిల్లా పరిగి మండలంలోని సెయ్యిపల్లి గ్రామానికి చెందిన ఎం.స్వాతి సంజీవప్ప (19)ను రిమాండ్‌కు తరలించారు. ఎర్రబద్ది గోపి అనే యువకుడు ట్రాన్స్ ఇండియా కార్పొరేషన్ నెట్‌వర్క్ అనే కంపెనీ పేరుతో అనంతపూర్ జిల్లాలో లోకల్‌యాప్‌లో ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటనలు ఇచ్చాడు. దీంతో అదే కంపెనీలో పనిచేస్తున్న అశోక్, వరలక్ష్మి, బ్రహ్మేంద్ర, స్వాతి రూ.10 వేల చొప్పున చెల్లించారు. ఆ తర్వాత కమీ షన్ వస్తుందని చెప్పి వారికి ఐడీ కార్డులు ఇచ్చి నిరు ద్యోగులను చేర్పించాలని చెప్పాడు. వారి ద్వారా అదేపనిగా మల్టీ లెవల్ మార్కెటింగ్ విధానంలో కంపెనీల్లో ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి తెలంగాణ, ఏపీలో సైబర్ మోసాలకు పాల్పడ్డాడు. ఈ కంపెనీపై 10 ఫిర్యాదులు ఉన్నాయని, నిందితుల వద్ద ల్యాప్‌టాప్, ఐదు మొబైల్స్, బ్యాంక్ అకౌంట్స్ సీజ్ చేశామని ఎస్పీ వివరించారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సమీక్షా సమావేశం



అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లను సన్మానిస్తున్న సభ్యులు

కరీంనగర్ లీగల్, జూలై 20: తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆదేశాల మేరకు శనివారం ఉమ్మడి జిల్లా వ్యాప్త పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వింజమూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లా కోర్టులో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రాసిక్యూటర్ల సమస్యలు, సందేహాలపై చర్చించారు. క్రిమినల్ కేసులు విచారణకు వచ్చే ముందు ప్రాసిక్యూటర్లకు వాటిపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. నిందితులకు శిక్షలు పడేలా దృష్టి సారించాలని ఆయన ప్రాసిక్యూటర్లకు సూచించారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మురళీధర్ రావు కొత్త చట్టాల గురించి వివరించారు. ఇటీవల కరీంనగర్ నుంచి హుజూరాబాద్‌కు బదిలీ అయిన వసంత, మంథని నుంచి మెట్‌పల్లికి బదిలీ అయిన ప్రణయ్‌లను సన్మానించారు. సమావేశంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ జంగిలి మల్లికార్జున్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఆరెల్లి రాములు, జూలూరి శ్రీరాములు, గౌరు రాజిరెడ్డి, గడ్డం లక్ష్మణ్, పెంట శ్రీనివాస్, లక్ష్మి ప్రసాద్, శరత్ పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ

జగిత్యాల టౌన్, జూలై 20: ప్రజలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయమూర్తి విసీల్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

వృద్ధుల పోషణ బాధ్యత విస్మరిస్తే చర్యలు

జగిత్యాల, జూలై 20 (ఆంధ్రజ్యోతి): వయోవృద్ధులైన కన్న తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదేనని, ఎవరైనా విస్మరిస్తే జైలుకు వెళ్లాల్సి వస్తుందని ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి తపజుల్ హుస్సేన్ హెచ్చరించారు. శనివారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం కింద దాఖలు అయిన కేసులను విచారణలు జరిపి సాక్షాధారాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, సెక్షన్ సీనియర్ సహాయకులు పద్మజ, ఫీల్డ్ అధికారి కొండయ్య, కౌన్సిలింగ్ కమిటీ ప్రతినిధులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

● జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి సమియోద్దీన్

మెట్‌పల్లి రూరల్, జూలై, 20: వర్షాకాలంలోని సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సమియోద్దీన్ అన్నారు. శనివారం మండలంలోని జగ్గసాగర్ గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు కావడంతో పేషెంట్ ఇంటికి వెళ్లి వివరాలు తెలుసుకొని తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. అంతకుముందు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల తీసుకుంటున్న జాగ్రత్తలపై మండల వైద్యాధికారి అంజిత్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్, మండల వైద్యధికారి అంజిత్ రెడ్డి, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కార్లు పాల్గొన్నారు.

మల్లాపూర్: ఇంటి ఆవరణంతో పాటు పరిసరాల్లో నీరు నిలువ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరవని జిల్లా వైద్యధికారి సమీయోద్దీన్ అన్నారు. శనివారం మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామంలోని వైద్య బృందంతో కలిసి పరిసరాలను పరిశీలించారు.

పారిశుధ్య పనులు చేపట్టాలి

మెట్‌పల్లి రూరల్, జూలై, 20 : మండలంలోని మేడిపల్లి గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తుగా పారిశుధ్య పనులను చేపట్టాలని ప్రజలు కోరారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యదర్శి రవళికి నాయకులు వినతిపత్రం అందజేశారు. బీజేవైఎం మండలాధ్యక్షుడు పీసు రాజేందర్‌రెడ్డి, గడ్డం దుర్గాప్రసాద్, గాడిపల్లి రాజుకుమార్, అంబటి రాజేష్, బండి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసిన వారికి కాంగ్రెస్‌లో గుర్తింపు

కొడిమ్యాల, జూలై 20: కష్టపడి పని చేసిన వారికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని చొప్పదండి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం యువతకు ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకుడు కొత్తూరి మహేష్‌ను చొప్పదండి మార్కెట్ కమిటీ అధ్యక్షునిగా నియామకం చేశారన్నారు. నియోజకవర్గంలో యువ నాయకులకు ప్రాధాన్యం ఉంటుందన్నారు.

మార్కెట్ కమిటీ నియామకంపై హర్షం

కొడిమ్యాల, జూలై 20: చొప్పదండి మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా కొత్తూరి మహేష్ నియామకంపై మండలంలోని పూడూర్ గ్రామ యువకులు పలువురు హర్షం వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని పూడూర్ గ్రామానికి చెందిన యువకులు చొప్పదండిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వెళ్లి మహేష్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో గుండు వినయ్‌కుమార్, అరుణ్, నరేష్, శివక్రిష్ణ, నవీన్ తదితరులు ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మెట్‌పల్లి రూరల్, జూలై, 20: మండలంలోని ఆత్మనగర్ గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి నిజాముద్దీన్ ప్రజలకు సూచించారు. శనివారం గ్రామంలోని చికెన్, మటన్ సెంటర్లను, హోటల్‌లను పరిశీలించారు. పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

గోదావరి పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రాయికల్, జూలై 20: రాయికల్ మండలంలోని బోర్నపెల్లి, జగన్నాథ్‌పూర్ గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు కడెం ప్రాజెక్ట్ నుంచి నీటిని వదులుతున్న దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ఖయ్యూం తెలిపారు. అవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని అన్నారు.

విద్యార్థులకు సన్మానం

బీర్‌పూర్, జులై 20: 10వ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు గౌరవాన్ని తీసుకొచ్చారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం బీర్‌పూర్ డండలంలోని తుంగూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి 10వ తరగతిలో ఫలితాల్లో ప్రతిభ కనుపరచిన విద్యార్థులకు గ్రామంలోని యువసేన యూత్ ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రథమ శ్రేణిలో ప్రతిభ కనుపరిచిన వారికి 5000, ద్వితీయ శ్రేణిలో ప్రతిభ కనుపరిచిన వారికి 3000 చొప్పున యూత్ సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందిచారు.

అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు

మెట్‌పల్లి రూరల్, జూలై, 11: ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి హెచ్చరించారు. గురువారం మండలంలోని వేంపేట గ్రామ శివారులో అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

దేవాలయ భూముల ఆక్రమణ నిలిపివేయాలి

కోరుట్ల, జూలై 20: పట్టణంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంకు సంబంధించిన 1399, 1492, 1505, 1521 సర్వే నంబర్లలో భూములు అక్రమణకు గురవుతున్నాయని శనివారం మున్సిపల్ కమిషనర్‌కు కౌన్సిలర్ పెండెం గణేశ్ వినతిపత్రం అందించారు. గతంలో రెవెన్యూ, దేవాదాయ శాఖకు చెందిన అధికారులు హద్దులు నిర్ణయించగా పలువురు హద్దులు తొలగించి అక్రమిస్తున్నారని పేర్కొన్నారు.

పాఠశాలలో తెలంగాణ బోనాలు

కథలాపూర్, జూలై 20 : మండల కేంద్రంలోని మాస్ట్రో ప్లే స్కూల్‌లో విద్యార్థులు తెలంగాణ బోనాల పండగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆకుల రాజేశ్, ప్రిన్సిపాల్ ఆకుల రంజిత్, డైరెక్టర్లు రాజేందర్ తదితరులు ఉన్నారు.

'పేదల ఇళ్లు కూల్చివేయడం సరికాదు'

కోరుట్ల, జూలై 20: నిరుపేదలు ఇండ్లు నిర్మించుకుంటే పోలీసులతో జులుం చేయించి కూల్చివేస్తారా.. అని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం. నాగయ్య పేర్కొన్నారు. పట్టణంలోని పూలే అంబేద్కర్ పోరాట కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశానికి హాజరై మాట్లాడారు. 923 సర్వే నంబర్‌లోని 52 ఎకరాల ప్రభుత్వ భూమిలో పేదలు ఇండ్లు నిర్మించుకుంటే కూల్చివేయడం దారుణమని ఆరోపించారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు లెల్లల బాలకృష్ణ, జిల్లా ప్రజాసంఘాల కన్వీనర్ తిరుపతినాయక్, చౌదరి, మల్యాల సురేశ్, శంకర్, కొండయ్య ఉన్నారు.

పసుపు పంటలో సస్యరక్షణ చర్యలు

మెట్‌పల్లి రూరల్, జూలై, 25: పసుపు పంట తెగుళ్లతో దెబ్బతినకుండా చీడపీడలను ఎప్పటికప్పుడు అంచనా వేసి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కరీంనగర్ ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త మదన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం చౌలమద్దిలో పసుపు రైతులకు అవగాహన కల్పించారు.

ముదిరాజ్‌లను బీసీ-ఏలోకి మార్చాలి

మెట్‌పల్లి, జూలై, 20 : ముదిరాజ్ కులస్థులను బీసీ-డీ నుంచి బీసీ- ఏలోకి మార్చాలని కుల సంఘం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి తోకల రాజేశ్వర్, జిల్లా అధ్యక్షుడు నీలం పెద్దన్న డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ముదిరాజ్ కుల సంఘం నాయకులతో కలిసి తహసీల్దార్ శేఖర్, ఆర్డీవో కార్యాలయంలోని సిబ్బందికి వినతిపత్రం అందజేసి సమస్యలను వివరించారు.

అంగన్‌వాడీల్లో మూడో తరగతి వరకు సమంజసం కాదు

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్యామ్‌సుందర్, భూమేశ్వర్

జగిత్యాల, జూలై 20 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీలను ప్లేస్కూల్స్‌గా మార్చి మూడవ తరగతి వరకు నిర్వహించాలనే ప్రభుత్వ ప్రతిపాదన సరైంది కాదని, వెంటనే సదరు యోచనను విరమించుకోవాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తిరుక్కోవెల శ్యామ్‌సుందర్, అంబటి భూమేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. అంగన్‌వాడీలు పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా తల్లిదండ్రులు గుర్తించడం లేదని అన్నారు. కాబట్టి 1వ, 2వ, 3వ తరగతులను అంగన్‌వాడీలకు అప్పగించడం సరియైన నిర్ణయం కాదన్నారు. ఇది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల మూసివేతకే దోహదపడుతుందని అభిప్రాయపడుతున్నామన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోనే పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్‌గా మార్చాలనే ప్రతిపాదన ఆహ్వానింపతగిదని అన్నారు. ఎంపిక చేసిన పాఠశాలల్లో తరగతికి ఒక టీచరు, సబ్జకుకు ఒక టీచరు, ప్రధానోపాధ్యాయులు, తగినంత బోధనేతర సిబ్బంది ఉండాలన్నారు.

భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● కలెక్టర్ సత్యప్రసాద్

ధర్మపురి, జూలై 20: భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. ధర్మపురి మండలంలోని రాయపట్నం, ధర్మపురి పట్టణంలోని గోదావరి నదీ పరివాహక ప్రాంతాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రాయపట్నం బ్రిడ్జిపై నుండి, ధర్మపురి మంగళిగడ్డ స్నానఘట్టం వద్ద నుంచి పెరుగుతున్న గోదావరి వరదను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో చెరువులు, కుంటల వద్దకు ఎవరూ వెళ్లవద్దని సూచించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల వాతావరణ శాఖ వారు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించినట్లు తెలిపారు. వర్షాలు కురుస్తున్న దృష్ట్యా వాగుల పొంగి, చెరువులు నిండు కుండలాగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రమాదకరంగా ఉన్న చెరువులు, కుంటల వద్దకు పిల్లలు, యువత ఎవరూ వెళ్లవద్దని అన్నారు. చెరువులు, వాగుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులకు సూచించారు. వర్షానికి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు మట్టి ఇళ్లు కూలిపోయే అవకాశం ఉందని, అందులో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, తక్షణ సహాయం కోసం డయల్ 100కు ఫోన్ సమాచారం ఇవ్వాలని కోరారు. పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాల దృష్ట్యా కరెంట్ స్తంభాల వద్దకు ఎవరు కూడా వెళ్లవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మదుసూధన్, డీపీవో దేవరాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ కృష్ణచైతన్య, ఎంపీడీవో రవీందర్ అధికారులు పాల్గొన్నారు.



రాయపట్నం బ్రిడ్జిపై నుంచి గోదావరి వరదను పరిశీలిస్తున్న కలెక్టర్

ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

ఎండపల్లి: మండలంలోని అంబార్‌పేట ప్రాథమిక ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శని వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రికార్డు లను, పరిసరాలను, ఓపీ సేవలు, ఐపీ సేవలను, రికార్డులను, ఫార్మసీని పరిశీలించారు. ఆసుపత్రిలో ప్రసూతి సేవలను, వైద్య సేవలను మెరుగు పరచాలని, వైద్యులు సమయపాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో రోగులకు శుభ్రమైన నీరు అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. జగిత్యాల ఆర్డీవో మధుసుధన్, డిప్యూటీ డీఎంఎచ్‌వో శ్రీనివాస్, ఎమ్మార్వో, ఎంపీడీవో, డీపీవో, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు ఆరెంజ్ అలర్ట్

● గోదావరి పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల టౌన్, జూలై 20: రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా వాతవరణ శాఖ జగిత్యాల జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించిందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుంచి శనివారం ఎస్పీ పోలీస్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. ప్రమాదకరంగా ఉన్న చెరువులు, కుంటల వద్దకు పిల్లలు, యువత వెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.



కథలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలిస్తున్న ఎస్పీ

నూతన చట్టాలపై అవగాహన కల్పించాలి

● కథలాపూర్ ఠాణాను తనిఖీ చేసిన ఎస్పీ

కథలాపూర్: దేశంలో అమలులోకి వచ్చిన నూతన చట్టాలు, సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ సూచించారు. శనివారం సాయంత్రం కథలాపూర్ పోలీస్ స్టేషనను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దొంగతనాలు జరగకుండా రాత్రి వేళల్లో పెట్రోలింగ్ చేయాలని అన్నారు. బ్లూకోల్ట్, పెట్రోల్ కారు 24/7 నిరంతరం గస్తీ తిరగాలని చెప్పారు.మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని నియంత్రించాల్సిన అవసరం ఉందని వివరించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, 100 డయల్‌కు వెంటనే స్పందించాలని చెప్పారు. అనంతరం ఠాణా పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు, సీఐ సతీష్, ఎస్సై నవీన్, సిబ్బంది ఉన్నారు.

గంజాయి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

మెట్‌పల్లి : గంజాయి రహిత జిల్లాగా మార్చడమే ప్రధాన లక్ష్యంగా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని ఎస్పీ అశోక్‌కుమార్ అన్నారు. మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి శనివారం పట్టణంలోని నరేంద్ర డిగ్రీ, ఇంటర్ కళాశాల విద్యార్థులకు వీడియోల ద్వారా అవగాన కల్పించారు. డ్రగ్స్ నివారణలో యువత పాత్ర గురించి అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. డ్రగ్స్ మత్తు పదార్థలు, గంజాయి గురించి తెలిస్తే స్థానిక పోలీసులకు, కానీ 100కు సమాచారం అందించాలన్నారు. మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు, సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్సైలు చిరంజీవి, శ్యామ్‌రాజ్, అనిల్, కిరణ్‌కుమార్, నవీన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు రూ.1.17 కోట్లు మంజూరు చేయాలి

● మంత్రి ఉత్తమ్‌కు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లేఖ

జగిత్యాల, జూలై 20 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల పట్టణ శివారులోని చింతకుంట చెరువు నాలా పరిసరాల్లో మురికి కాలువల ఆధునీకరణ కొరకు రూ. 1.17 కోట్లు మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి శనివారం ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి లేఖ రాశారు. వర్షాకాలంలో చెరువు నాలా పరిసరాలను ఉప్పొంగటంతో జనావాసాలు నీటిమయమవుతున్నాయని వివరించారు. నాలా కాలువ ఆధునీకరణకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు.

ఎస్ఆర్ఎస్‌పీ భూములను కాపాడాలి

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువల నిర్మాణ సమయంలో సేకరించిన భూములు కబ్జాకు గురికాకుండా రక్షించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌కు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లేఖ రాశారు. భవిష్యత్ ప్రజా అవసరాలకు వినియోగించుకునే విధంగా కాకతీయ ప్రధాన కాలువ పరిధిలోని నర్సింగాపూర్, ధరూర్, అంతర్గాం, అంబారిపేట, హస్నాబాద్, చల్‌గల్, తాటిపల్లి తదితర గ్రామాలలో సమగ్ర సర్వే జరిపి హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా జగిత్యాల పట్టణ సరిహద్దులో గల మోతే, కండ్లపల్లి, ముప్పారపు చెరువుల సరిహద్దులు, బఫర్ జోన్లు నిర్ధారించాలని వేరొక లేఖలో కలెక్టర్‌ను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కోరారు.

వైద్య శిబిరం

రాయికల్, జూలై 20: రాయికల్ పట్టణంలోని శ్రీసత్య హాస్పిటల్, కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత గుండె వైద్య శిబిరాన్ని మున్సిపల్ ఛైర్మన్ మోర హన్మాండ్లు ప్రారంభించారు. ఈ శిబిరంలో గుండె వైద్య నిపుణులు డాక్టర్ సుశీల్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అండె ఉదయ్ కుమార్‌లు 150 మందిని పరీక్షించి, అవసరమైనవారికి ఈసీజీ, టుడీ ఇకో, బీపీ, షుగర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి రోగులకు పలు వైద్య సూచనలు అందించారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ గండ్ర రమాదేవి, ఎస్సై అశోక్, మున్సిపల్ కౌన్సిలర్ మ్యాకల అనురాధరమేష్, మాజీ ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి సురేందర్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నారు.

శివాలయానికి తాకిన చెరువు నీరు

రాయికల్, జూలై 20: గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షంతో రాయికల్ పట్టణంలోని జన్నయ చెరువు నిండటంతో శివాలయానికి తాకింది. నీళ్ల ఆలయంలోని పశువుల పాక వరకు రాగా స్పందించిన హిందూ ధర్మ రక్షకులు సుమన్, సామల సతీష్‌లు పశువులను సురక్షిత ప్రదేశానికి తరలించారు. పోలీసులు ఆలయ నిర్వాహకులను సురక్షిత ప్రదేశానికి తరలించారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

● ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి, జూలై 20: అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పనిచేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హెచ్చరించారు. శనివారం గొల్లపల్లి ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రభుత్వ శాఖల పనితీరుపై మండల స్థాయి సమీక్ష నిర్వహించగా ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, వ్యవసాయ, విద్యుత్, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ శాఖ, నీటి పారుదల, మిషన్ భగీరథ, రెవెన్యూ శాఖ, ఉపాధి హామీ పథకం, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఐకేపీ తదితర అన్ని శాఖలకు సంబంధించిన ఆయా శాఖల అధికారులు మండలంలో ఉన్న సమస్యలు, పరిష్కారాల పై సమావేశంలో సమీక్షలు చదివి వినిపించారు. అనంతరం ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. విస్తారంగా వర్షాలు పడుతున్న దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముందని, సంబంధిత వైద్యా శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని ఆదేశించారు. మండలంలో ఎక్కడైనా విష జ్వరాలు విజృంభిస్తే వెంటనే ఆయా ప్రదేశాల్లో ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని బాధితులకు అత్యవసర వైద్యసేవలు అందేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రూ. 2 లక్షల రైతు రుణమాఫీ పథకంను అర్హులైన రైతులందరికీ వర్తిస్తుందని అన్నారు. ఎవరికైనా రుణమాఫీ కాకుంటే వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకుని రుణమాఫీ అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సాయిబాబా, తహసీల్దార్ మహ్మద్ నజీర్, ఎంపీడీవో రాంరెడ్డి, ఏవో కరుణ, ఎంఈవో జమునా దేవి, మండల వైద్యాధికారి డా. నరేష్, పశువైద్యాధికారి డా. రవీందర్, ఏపీఎం త్రివేణి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు మమత, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

అబద్ధాల పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

● మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

జగిత్యాల, జూలై 20 (ఆంధ్రజ్యోతి): అబద్ధాలతో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అవే అబద్ధాలతో పాలన సాగిస్తోందని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శనివారం జగిత్యాల పట్టణంలోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడారు. రూ. లక్ష రుణ మాఫీ చేశామని చెబుతూనే రూ.2లక్షలు మాఫీ చేస్తున్నట్లు పత్రిక ప్రకటనలు కాంగ్రెస్ సర్కారు చేస్తోందని విమర్శించారు. యాసంగి, వానాకాలం సీజన్‌లలో చెల్లించాల్సిన రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టారని ఆరోపించారు. రుణమాఫీలో కోతపెట్టి రైతులను మోసం చేసారని మండిపడ్డారు. పంట నష్టపరిహారం ఇవ్వకుండా అన్నదాతలను గోస పెడుతున్నారని విమర్శించారు. రైతు భరోసా పేరుతో యాసంగి, వానాకాలం సీజన్‌లో రైతులకు, కౌలు రైతులకు రూ. 15 వేలు, రైతు కూలీలకు రూ. 12 వేలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.

వానాకాలం, యాసంగి సీజన్‌లో రైతులకు చెల్లించాల్సిన రైతు భరోసా సొమ్ము సుమారు రూ. 20 వేల కోట్లకుపైనే ఉంటుందన్నారు. రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టి ఆ డబ్బులో కొంత భాగాన్ని రుణమాఫీకి మళ్లించి రైతులకు మేలు చేసినట్లు రేవంత్ సర్కారు మోసం చేస్తుందన్నారు. రైతు బంధు కింద జూన్‌లో ఇవ్వాల్సిన నిధుల నుంచే రూ. 7000 కోట్లు రుణమాఫీకి దారి మళ్లించి రైతులను దగాకు గురిచేస్తుందని విమర్శించారు. సుమారు 40 లక్షల పైచిలుకు రైతులు రూ. లక్ష వరకు రుణాలు తీసుకుంటే.. కేవలం 11 లక్షల మందినే ఎట్లా ఎంపిక చేస్తారని ప్రశ్నించారు. రుణమాఫీకి పట్టాదారు పాస్‌బుక్ ప్రామాణికమైతే మళ్లీ రేషన్ కార్డు ఎందుకు అని ప్రశ్నించారు. బ్యాంకుల నుంచి తీసుకున్న ఆయా రుణాల మొత్తాన్ని చెల్లించి డిఫాల్టర్ల జాబితా నుండి రైతులను తొలగించి కొత్తగా రుణాలు మంజూరు చేయించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జగిత్యాల నియోజకవర్గంలోని 9 ఆలయాల అభివృద్ధి కొరకు తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా మంజూరైన రూ. 90 లక్షల ప్రొసీడింగ్ పత్రాలను ఆయా దేవాలయాల కమిటీ సభ్యులకు అందజేశారు. టీటీడీ బోర్డు మెంబర్‌గా వ్యవహరించిన సమయంలో నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి నిధులను మంజూరు చేసిన కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కృషి చేసిన దావ వసంత సురేష్‌లను దేవాలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జడ్పీ ఛైర్‌పర్సన్ దావ వసంత సురేశ్, మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ హరిచరణ్ రావు, మార్క్‌ఫెడ్ మాజీ ఛైర్మన్ లోక బాపురెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

రాయికల్, జూలై 20: రాయికల్ పట్టణంలోని హనుమాన్ ఆలయం, కొత్తపేట, సింగరావుపేట ఆలయాలకు రూ.10 లక్షల చొప్పున నిధుల మంజూరుకు కృషి చేసిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావును రాయికల్ పట్టణ, మండల బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిధుల మంజూరుకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ జడ్పీ ఛైర్ పర్సన్ దావ వసంతసురేష్, పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్ కుమార్, కౌన్సిలర్లు శ్రీధర్‌రెడ్డి, మహేష్ గౌడ్, సాయి కుమార్, మహేందర్, సత్యనారాయణ, మాజీ మార్కెట్ ఛైర్మన్ ఉదయశ్రీ, మాజీ మార్కెట్ వైస్ ఛైర్మన్ మల్లేష్, మహిళా అధ్యక్షురాలు స్పందనసాగర్ రావు, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బీర్‌పూర్,జులై 20:గోదావరి నదిపరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాథోడ్ విట్టల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20న వానాకాలం పంటకోసం కడెం ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు నీటి విడుదల చేయడం జరిగిందని గోదావరి పరివాహక ప్రాంతాలను ఆనుకొని ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నది ప్రవాహం పెరుగనున్న తరుణంలో పశువుల కాపరులు నదిలోనికి పశువులను దింపకూడదని అన్నారు.

ఆశాఢమాసం.. గోరింటాకు వేడుకలు

జగిత్యాల, జూలై 20 (ఆంధ్రజ్యోతి)/ జగిత్యాల టౌన్, జూలై 20: ఆశాడ మాసాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయంలో మెప్మా రిసోర్స్ పర్సన్ల ఆధ్వర్యంలో గోరింటాకు సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ అడువాల జ్యోతితో పాటు 100 మందికిపైగా ఆర్పీలు ఒకే వేదికపైకి చేరుకుని చేతిలకు గోరింటాకు పెట్టుకుని వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో టీఎంసీలు రజిత, రాధతో పాటు ఆర్పీలు, మహిళలు తదితరులు ఉన్నారు. అలాగే పురాణీపేటలో ఉన్న లోకమాత పోచమ్మ తల్లి ఆలయ ఆవరణలో గోరింటాకు వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ అడువాల జ్యోతి, మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ తాటిపర్తి విజయ లక్ష్మిలు హాజరై వేడుకల్లో పాల్గొని మహిళలకు గోరింగాకు విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ములస్తం లలిత, పద్మ, భారతి, లావణ్య, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పిప్పరి అనిత తదితరులు ఉన్నారు.



పోచమ్మతల్లి ఆలయంలో వేడుకలు

రాయికల్: రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో ఆషాఢ మాసం గోరింటాకు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హిందూ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా, ప్రకృతి మాత ప్రసాదించిన గోరింటాకును తీసుకువచ్చి పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయినిలు, విద్యార్థినులు సామూహికంగా కూర్చుని గోరింటాకును పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ మచ్చ లలితగంగాధర్, ఉపాధ్యాయినిలు శృతి, సంజన తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఆషాడమాసం పురష్కరించుకొని గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, ఉపాధ్యాయులు మద్దెల సరోజన, డి. విజయ, ఎం. విజయ, సుజాత, పీడి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.



మల్యాల లాస్య స్కూల్‌లో గోరింటాకు వేడుకలు

మల్యాల : మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల లాస్య స్కూల్‌లో శనివారం గోరింటాకు వేడుకలను నిర్వహించారు. ఆషాఢమాసం సందర్భంగా గోరింటాకు ప్రత్యేకతను వివరిస్తూ సంబరాలు జరుపగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం సుస్మ, కరస్పాండెంట్ రాజు ఉపాధ్యాయులు పాల్గొన్నారు